అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్య, వైద్యం, ఆరోగ్యం, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి, సొంత భూమి తదితర రంగాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ(బొజ్జ తారకం) సమన్వయకర్త జన్ను సాంబయ్య అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలనాయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు రిపబ్లికన్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలపై అవగాహన కలిస్తామన్నారు. ప్రధాన సమస్యలే ఎజెండాగా ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అంబేడ్కర్ వాదులు, అభ్యుదయవాదులను ఏకం చేసి ముందుకు సాగుతామన్నారుడ్కిందులో భాగంగా ఈ నెల 17న నగరంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు అభినందనలు



కాచిగూడ: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన టీ పీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాజ్ కిరణ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌తో కలిసి అభినందించారు. మంత్రికి బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

ప్రతిపక్షాల వైఫల్యంతోనే బీజేపీ విజయం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్షాల వైఫల్యం కారణంగా మిజోరాం మినహా మిగతా రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించిందని ఎంసీపీఐయూ జాతీయ కార్యదర్శి మద్దికాయ అశోక్ ఓంకార్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ఒంటెత్తు పోకడల కారణంగానే బీజేపీ అత్యధికంగా సీట్లు సాధించిందన్నారు. దీనిని గుణపాఠంగా భావించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత లౌకిక ప్రజాస్వామ్య శక్తులపై ఉందన్నారు. ఎంసీపీఐయూ, ఆర్ఎంపిఐతో కలిసి డిసెంబర్ 17 నుంచి 20 వరకు చెన్నైలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గాదగోని రవి, పల్లెపు ఉపేందర్‌రెడ్డి, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, వసుకుల్ల మట్టయ్య, పెద్దారపు రమేష్, కుంభం సుకన్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



మాట్లాడుతున్న గుజ్జ సత్యం

కాచిగూడ: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వీలైనంత త్వరగా అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ అమల్లోకి రావడం వల్ల పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు. ప్రభుత్వం సివిల్ కన్‌స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టబద్ధమైన హోదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. బీసీ యువతకరు రూ.10 లక్షల వరకు పూచీకత్తులేని, వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని కోరారు.

తొలగించిన కులాలను బీసీ జాబితాలో చేర్చాలనడం విడ్డూరం

కవాడిగూడ: రాష్ట్ర ప్రభుత్వం గతంలో తొలగించిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరడం విడ్డూరంగా ఉందని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన విభాగం అధ్యక్షుడు అంబటి సుధాకర్ గంగపుత్ర అన్నారు. మంగళవారం బండమైసమ్మ నగర్‌లోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీసీ జాబితాలో ఉన్న 26 కులాలను గత ప్రభుత్వం తొలగిస్తే తిరిగి వాటిని బీసీ జాబితాలో చేర్చాలని ఆర్ కృష్ణయ్య కోరడం దారుణమన్నారు. బీసీల ఐక్యతను దెబ్బతీసేందుకు ఆయన కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సమావేశంలో బీసీ ఏ కులాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలి



కాచిగూడ: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ వైశ్య సమాఖ్య ఉపాధ్యక్షులు, వాసవీ ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికకానున్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు విషయమై ముఖ్యమంత్రితో చర్చించాలని జ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుపై గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకునేలా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు

లిబర్టీ: ప్రభుత్వం దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ అన్నారు. మంగళవారం మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహత్తర లక్ష్యంతో ఎస్సీల సంక్షేమం కోసం ఆర్థిక ప్రగతి కోసం గత ప్రభుత్వం సబ్‌ప్లాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ నగర సుందరీకరణ పేరుతో ఎస్సీ నిధులను దారి మళ్లించాలని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పారీ ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. సమావేశంలో సుధాకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాప్ అనుమతులు రద్దు చేయాలి



వైన్ షాప్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్పొరేటర్ అమృత

షాప్ ఎదుట స్థానికులతో కలిసి కార్పొరేటర్ ఆందోళన

నల్లకుంట: నల్లకుంట తిలక్‌నగర్ మెయిన్ రోడ్డు, మహేష్ పాన్‌షాప్ ఎదురుగా వైన్ షాప్ ఏర్పాటును స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో స్థానిక కార్పొరేటర్ అమృతకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ మంగళవారం స్థానికులు, బీజేపీ నాయకులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్ షాప్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానికులతో కలిసి ఎక్సైజ్ కమిషనర్, కాచిగూడ ఎక్సైజ్ సీఐని కలిసి జనావాసాల నడుమ వైన్ షాపు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి, కార్పొరేటర్ వై. అమృత మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య వైన్ షాపు ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న వైన్ షాప్ వద్ద వాహనాల పార్కింగ్ సదుపాయం కూడా లేదని, దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. మందుబాబుల కారణంగా మహిళలు, యువతులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు అనుమతులు రద్దు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నగర నాయకులు సి. వినోద్ యాదవ్, టీఆర్టీ మహేష్, మహేందర్, ఎంబీ.కిశోర్ కుమార్, లక్ష్మణ్ కుమార్, శివ మంగి, మాచర్ల అర్జున్, అచ్చిని మహేష్, మల్లిఖార్జున్, ధర్మేందర్, మధు సూదన్, రవికాంత్‌తో పాటు పలువురు ఆ పార్టీ మహిళా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సేల్స్ రెప్స్ సమస్యలు పరిష్కరించాలి



కార్మిక కమిషనరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

చిక్కడపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు మంగళవారం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని తెలంగాణ కార్మిక కమిషనరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్‌ల యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ.రాజుభట్ మాట్లాడుతూ సేల్స్‌ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976ను పునరుద్ధరించాలని, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు చట్టబద్ధమైన పనివిధానం రూపొందించాలని, మెడికల్‌రిప్స్ ప్రభుత్వ ఆస్పత్రుల, ఇనిస్టిట్యూషన్‌లలో పని చేసుకునేందుకు ఉన్న అడ్డంకులు తొలగించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. మందులు, మందుల పరికరాలపై విధిస్తున్న జీఎస్టీని తొలగించాలని, మందుల ధరలు తగ్గించాలని, డేటా గోప్యతను కాపాడాలన్నారు. అమ్మకాలపై మెడికల్ రిప్స్‌ను యాజమాన్యాలు వేధించవద్దని, ట్రాకింగ్ పరికరాల ద్వారా వ్యక్తిగత కొనుగోలు గోపత్యకు భంగం కలిగించొద్దని, పనిచేసే ప్రదేశాల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా పనిచేసుకునే వెసలుబాటు కల్పించాలన్నారు. అనంతరం కార్మిక కమిషనర్ అహ్మద్ నదీమ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో యూనియన్ ప్రతినిధులు భానుచందర్, బానుకిరణ్, జగదీశ్ సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నిరుద్యోగులు

చిక్కడపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులు పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశపెట్టుకున్న నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మూడు రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు టీఎస్‌పీఎస్సీపై సమీక్ష చేపట్టారన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా ఉన్న జనార్థన్‌రెడ్డిని వివరణ కోరగా ఆయన భయంతో రాజ్‌భవన్‌కు వెళ్లి రాజీనామా లేఖను ఇచ్చారన్నారు. జనార్ధన్‌రెడ్డి విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో పలువురు నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న మేడి పాపయ్య మాదిగ

హిమాయత్‌నగర్: వర్గీకరణ సాధనకు మాదిగలు మరోపోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయనను నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా సంద్ర పల్లి వెంకటేశ్ మాదిగను నియమించారు. ఈ సందర్భంగా మేడి పాపయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ విద్య, ఉద్యోగాల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 60 లక్షల జనాభా ఉన్న మాదిగలకు గత ప్రభుత్వ హయాంలో అన్యాయం జరిగిందన్నారు. ప్రధాని మోదీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాదిగలను మోసం చేశారని ఆరోపించారు. వర్గీకరణపై తీర్మానం చేయాలన్నారు.

నూతన కార్యవర్గం..

ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కేదాసి మోహన్, నాగారం బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పందుల సంజీవ, కునుకు జానయ్య, పడిశాల వెంకన్న, ప్రధాన కార్యదర్శులుగా కల్లేటి లక్ష్మణ్, బోడ నగేష్, యాదగిరి, అధికార ప్రతినిధులుగా కుర్రాల శ్రీనివాస్ మంచాల యాదగిరి, కార్యదర్శులుగా మొండి కత్తి ఎల్లయ్య, కోహిర్ లాజర్, బండారి అశోక్ సహాయ కార్యదర్శిగా చింతకోట్ల రామస్వామి, వేముగడ్డ సంపత్, పొలిట్ బ్యూరో సభ్యులుగా నరసింహ, వెంకన్న, వెంకటేశ్వర్లు, పరుశురాంలను ఎన్నుకున్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

లిబర్టీ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డి.కుమారస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరారు. మంగళవారం దళ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీసీ రిజర్వేషన్లు పెంచాలన్నారు. సమావేశంలో సాయి, ఆయాన్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిక్కడపల్లి: పెండింగ్‌లో ఉన్న సీవరేజ్, మంచి నీటి సరఫరా సమస్యలను త్వరితగతిన పరిష్కరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆమె మెట్రోవాటర్‌సీవరేజ్ బోర్డు జలమండలి ఎండీ దాన కిషోర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలో నూతన పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని, పెండింగ్‌లో పైప్‌లైన్ నిర్మాణ పనులను త్వరలో చేపట్టాలని కోరారు. వెంటనే స్పందించిన వాటర్‌బోర్డు ఎండి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి పనులను త్వరిత గతిన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.



వాటర్‌బోర్డు ఎండీ దానకిషోర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

వీరభద్రస్వామి కల్యాణానికి తరలిరావాలి

కాచిగూడ: శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న కర్మన్‌ఘాట్ ఏపీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న కురవి వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సంస్థ వ్యవస్థాపకురాలు కాసుల అనసూయమ్మ అన్నారు. మంగళవారం కాచిగూడలో సేవా సమితి మహిళా అధ్యక్షురాలు శ్వేత, ప్రతినిధులు శకుంతల, సబిత, కల్పన, మాధవి లత తదితరులతో కలిసి ఆమె మాట్లాడారు. రాష్ట్ర దేవాదాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న శ్రీ వీరభద్ర స్వామి కల్యాణ వేడుకలకు హాజరయ్యే మహిళలందరికీ ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

16న గిరిజన ప్రజాప్రతినిధులకు సన్మానం

పంజగుట్ట: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన 12 మంది గిరిజన ప్రజాప్రతినిధులను ఈ నెల 16న రవీంద్ర భారతిలో స న్మానించనున్నట్లు గిరిజన ఇంటలెక్చువల్స్ ఫోరం ఆదివాసి గిరిజన విద్యార్థి సంఘం అధికార ప్రతినిధి శరత్‌నాయక్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ సన్మాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులు హాజరుకానున్నట్లు తెలి పారు. గౌరవ అతిథిగా మంత్రి సీతక్క పాల్గొంటారన్నారు. గిరిజన సంఘాల నేతలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నాళ్ల కెన్నాళ్లకు..



జూబ్లీహిల్స్ రోడ్ నెం. 44లో ఫుట్‌పాత్‌లపై మొక్కలు నాటుతున్న సిబ్బంది

బంజారాహిల్స్: రోడ్లు గుంతలు తేలాయని.. అడుగడుగునా డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్నాయని, ఫుట్‌పాత్‌లు నిరుపయోగంగా మారాయని, వీధి దీపాలు వెలగడం లేదని గత దశాబ్ద కాలంగా జూబ్లీహిల్స్ కాలనీవాసులు సంబంధిత అధికారులకు మొర పెట్టుకున్నారు. స్థానిక ఎమ్మెల్యేలను కలిసి కూడా తమ సమస్యలు విన్నవించుకున్నారు. అయితే ఏనాడూ జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు జూబ్లీహిల్స్ కాలనీవాసుల సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో రోజురోజుకు ఫుట్‌పాత్‌లు, రోడ్లు నాసిరకంగా మారి గుంతలు తేలి స్థానికులకు ప్రత్యక్ష నరకాన్ని చూపించాయి. ఈ నెల 7న జూబ్లీహిల్స్ రోడ్ నెం 44లో నివసించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో అధికారులు సీఎం ఇంటికి దారితీసే రోడ్లు, ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీ మ్యాన్‌హోళ్లపై దృష్టి సారించారు. గత రెండు రోజుల నుంచి ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎన్నోమార్లు తాము మొరపెట్టుకున్నా అధికారులు వినిపించుకోలేదని సీఎం ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందనే భయంతో ఇన్నాళ్లకు రోడ్లు, ఫుట్‌పాత్‌లు బాగుపడుతున్నాయని కాలనీవాసులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేయాలి



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ

ముషీరాబాద్: తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. మంగళవారం ఆయన విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న విషయాన్నిరాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అవశ్యకతపై నివేదిక అందజేసిందన్నారు. వర్గీకరణతోనే రాజ్యాంగబద్ధంగా మాదిగ మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నో సభలలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి జరగనున్న తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేయడమేగాక అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. సమావేశంలో నాయకులు డాక్టర్ మీసాల మల్లేష్, గణేష్, బల్గర్ హుస్సేన్, పసులాది యాదగిరి, వేణుగోపాల్, డప్పు శివరాజ్, శాపకృష్ణ, నకిరేకంట అంజయ్య, రజిని, ముద్దర్ల నాగమణి, రాజేష్‌కన్నా, మారపాక నరేందర్, కొడెపాక సారంగం, సల్లూరి శ్రీనివాస్, నందకిషోర్ శంకర్, ఎక్కిరాల రవి, కంద నర్సింహ్మా, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ముషీరాబాద్: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. డివిజన్ పరిధిలోని హరినగర్ వైట్ హైజ్ వద్ద మంచినీటి పైపులైన్ పగిలిపోవడంతో నీరు వృథాగా పారుతోంది. స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన కార్పొరేటర్ రవిచారి మంగళవారం సమస్యను పరిశీలించారు. జలమండలి డీజీఎం మోహన్‌రావుకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే సిబ్బందిని పిలిపించి పగిలిన మంచినీటి పైపులైన్‌కు మరమ్మతులు చేయించి కొత్త పైపులైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పాటుపడతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవిచారి

బహుముఖ ప్రజ్ఞాశాలి కట్టమంచి రామలింగారెడ్డి



కట్టమంచి రామలింగారెడ్డికి నివాళులర్పిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు

చిక్కడపల్లి: బహుముఖ ప్రజ్ఞాశాలి కట్టమంచి రామలింగారెడ్డి అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా బహుముఖ ప్రజ్ఞాశాలి కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ కవిగా కట్టమంచి వారిది విశిష్టమైన శైలి అని , 19 ఏళ్ల వయసులోనే కండకావ్యంగా ముసలమ్మ మరణం రచించారన్నారు. తన రచనల ద్వారా అన్ని తరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. 1926లో స్థాపించిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మొదటి వీసీగా నియమితులై వర్సిటీకి మంచి పేరు సంపాదించి పెట్టారన్నారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు జనార్దనమూర్తి, పొత్తూరి సుబ్బారావు, అంజిబాబు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



చిక్కడపల్లి: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చిక్కడపల్లి ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, సింగారాపు రమేష్, శ్రీనివాస్, రవీందర్, చేపూరి లక్ష్మణ్, శ్రీనివాస్, నీలా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

అంబర్‌పేట: సీపీఎల్ ప్రధాన రోడ్డుపై తలెత్తిన డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి అంబర్‌పేట సీపీఎల్ రోడ్డులోని పోలీస్ స్టేషన్ సమీపంలో నెలకొన్న సమస్యను పరిశీలించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట జలమండలి అధికారులు రామకృష్ణ, విష్ణువర్ధన్, జీఎచ్‌ఎంసీ ఈఈ పేర్రాజు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



సీపీఎల్ రోడ్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్